ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# లెండిలో సిటిజన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్

ప్రజాశక్తి- డెంకాడ

ఒక్కరి కోసం అందరు.. అందరి కోసం ఒక్కరు.. అనే స్ఫూర్తితో సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ లెండి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఆవిష్కృతమైంది. కేన్సర్ చికిత్సకు సహాయమందించే లక్ష్యంతో రూపుదిద్దుకున్న సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్ గురించి, స్థానిక లెండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్ ఉద్యమంలో లెండి కళాశాల విద్యార్థులు భాగస్వాములయ్యారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ పి.మధుసూదనరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయపడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. భావి భారత పౌరులుగా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్న విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. వికసిత్ భారత లక్ష్య సాధనలో విద్యార్థులదే కీలక భూమిక అని, విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం ద్వారా వికసిత భారత్ ఆవిష్కృతం అవుతుందని అన్నారు. సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కేన్సర్ వ్యాధిపై పోరాటంలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని కోరారు. సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ సిఎండి పి.రమేష్ బాబు మాట్లాడుతూ, మంచితనం, పరోపకారం మనుషులందరి సహజ లక్షణాలేనని, అయితే వేర్వేరు కారణాలతో ఆ లక్షణాలు మరుగునపడిపోతున్నాయని అన్నారు. ఎవరికి కష్టం వచ్చినా అందరూ అండగా ఉంటామనే సంకల్పంతో సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్ పనిచేస్తుందని వెల్లడించారు.

Date: 2025-07-28, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ఆంధ్రప్రభ

# సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ ఉద్యమంలో లెండి కళాశాల విద్యార్థులు



● క్యాన్సర్ చికిత్సకు సహాయమందించే లక్ష్యంతో సిటిజెన్ ఫోర్స్ క్లబ్ ఆవిష్కారం ● లెండి ఇనిస్టిట్యూట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులకు అవగాహన సదస్సు



డెంకాడ, జులై 27(ఆంధ్రప్రభ): ఒక్కరి కోసం అందరు.. అందరి కోసం ఒక్కరు.. అనే స్ఫూర్తితో సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ ఆవిష్కృతమైంది. క్యాన్సర్ చికిత్సకు సహాయమందించే లక్ష్యంతో రూపుదిద్దుకున్న సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ గురించి, స్థానిక లెండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నందు శనివారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ ఉద్యమంలో లెండి కళాశాల విద్యార్థులుభాగస్వాములయ్యారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ పి. మధు సూదనరావు ప్రారంభోపన్యాసం చేశారు. ఆపదలో ఉన్నవారికి సహాయపడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భావి భారత పౌరులుగా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్న విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. వికసిత్ భారత లక్ష్య సాధనలో విద్యార్థులదే కీలక భూమిక అని, విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం ద్వారా వికసిత భారత్ ఆవిష్కృతం అవుతుందని పేర్కొన్నారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని మధుసూదనరావు కోరారు. అనంతరం, సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ సీఎండీ పి. రమేష్ బాబు మాట్లాడుతూ, మంచితనం, పరోపకారం మనుషులందరి సహజ లక్షణాలేనని.. అయితే, వేర్వేరు కారణాలతో ఆ లక్షణాలు మరుగునపడిపోతున్నాయని అన్నారు. మనుషుల్లో దాగివున్న మంచితనాన్ని, పరోపకారాన్నివెలికితీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరోపకారం చేసే ప్రతి వ్యక్తికీ వెన్నుదన్నుగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఓ బలమైన వ్యవస్థ అండగా ఉందనే భరోసా ఇవ్వడం ద్వారా పరోపకారం చేసేవారికి మరింత ప్రోత్సాహం, మద్దతు లభిస్తా యనివెల్లడించారు. రాజ్యాంగం ప్రకారం మనకు సంక్రమించిన ప్రాథమిక హక్కులను పొందటం కంటే ముందు.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ) ప్రకారం, ప్రాథమిక విధులను పాటించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి ఒక్కరికీ ప్రాథమిక విధులను గుర్తు చేస్తూ, వాటిని అందరూ పాటించేలా అవగాహన కల్పించేందుకు సిటిజెన్ ఫోర్స్ కృషి చేస్తుందని తెలిపారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ స్థాపించడం వెనుక ఎంతో ఆవేదన, మరెంతో పోరాటం దాగివున్నాయని రమేష్ బాబు అన్నారు. తన సోదరి మరణించే అరగంట ముందు ఆమెకు క్యాన్సర్ ఉన్నట్లుగా తెలిసిందని చెప్పారు. ఆమెను బతికించుకోవాలనే తపన తమకు.. జీవించివుండాలనే ఆశ తమ సోదరికీ ఉన్నప్పటికీ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని గుర్తు చేసుకున్నారు. నాటి ఘటనతో తమ కుటుంబం ఎంతో వేదనకు గురైందని, అలాంటి ఆవేదన ఇంకెవ్వరూ అనుభవిం చకూడదనే ఆలోచనతో క్యాన్సర్ క్లబ్ కు రూపకల్పన చేశామని తెలియజేశారు. ఎవరైనా క్యాన్సర్ వ్యాధి బారినపడినట్లయితే.. వ్యాధిని ఎదుర్కోవడంతో పాటు, ఆ వ్యాధి చికిత్సా వ్యయం, చికిత్సా కాలంలో కుటుంబ పోషణ, దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే ఆ వ్యక్తి కుటుంబ భవిష్యత్తు.. ఇవన్నీ ఆందోళన కలిగించే అంశాలే.. ఈ పరిస్థితిని అధిగమించి, ఎవరికి కష్టం వచ్చినా అందరూ అండగా ఉంటామనే సంకల్పంతో సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ పనిచేస్తుందని వెల్లడించారు. ఒక్కరి కోసం అందరు.. అందరి కోసం ఒక్కరు అనే స్ఫూర్తితో ఈ క్యాన్సర్ క్లబ్ రూపుదిద్దుకుందని తెలియజేశారు. తరతరాలుగా శుభకార్యాల్లో కొనసాగుతున్న చదివింపులు అనే సంస్కృతి మనందరికీ తెలిసిన అంశమే.. మంచి చెడుల్లో ఒకరికి అందరూ తోడుగా ఉంటామనే ఈ గొప్ప సంస్కృతిని అనుకరిస్తూ క్యాన్సర్ క్లబ్ ను రూపొందించామని చెప్పారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లో చేరడం ద్వారా, క్యాన్సర్ వ్యాధి లాంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడు తున్నవారికి చికిత్స నిమిత్తం సహాయం లభిస్తుందని ప్రకటించారు. సహాయం కావాల్సిన వారికి మిగతా సభ్యులందరి సహకారంతో మెరుగైన వైద్య చికిత్స లభించేలా సిటిజెన్ ఫోర్స్ కృషి చేస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరికీ వైద్యం నిలిచిపోకూడదనే సంకల్పంతో, అటువంటి పరిస్థితుల్లో ఉన్న వారికి సహాయం అందించడమే సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రాష్ట్ర రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ ఆసుపత్రి, వైద్య పరిశోధన సంస్థను నెలకొల్పుతున్నామని ప్రకటించారు. విద్యార్థులందరూ సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లో సభ్యులుగా చేరాలని రమేష్ బాబు కోరారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ నందు సభ్యులుగా చేరేందుకు కళాశాల విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) డాక్టర్ తమ్మినేని హరిబాబు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ ఉద్యమంలో లెండి కళాశాల విద్యార్థులు



- క్యాన్సర్ చికిత్సకు సహాయమందించే లక్ష్యంతో సిటిజెన్ ఫోర్స్ క్లబ్ ఆవిష్కారం
- లెండి ఇనిస్టిట్యూట్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులకు అవగాహన సదస్సు



డెంకాడ, జులై 27 (ఆంధ్రప్రభ): ఒక్కరి కోసం అందరు.. అందరి కోసం ఒక్కరు.. అనే స్ఫూర్తితో సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ ఆవిష్కృతమైంది. క్యాన్సర్ చికిత్సకు సహాయమందించే లక్ష్యంతో రూపుదిద్దుకున్న సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ గురించి, స్థానిక లెండి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నందు శనివారం నాడు అవగాహన సదస్సు నిర్వహించారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ ఉద్యమంలో లెండి కళాశాల విద్యార్థులుభాగస్వాములయ్యారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ పి. మధు సూదనరావు ప్రారంభోపన్యాసం చేశారు. ఆపదలో ఉన్నవారికి సహాయపడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భావి భారత పౌరులుగా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్న విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. వికసిత్ భారత లక్ష్య సాధనలో విద్యార్థులదే కీలక భూమిక అని, విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం ద్వారా వికసిత భారత్ ఆవిష్కృతం అవుతుందని పేర్కొన్నారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని మధుసూదనరావు కోరారు. అనంతరం, సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ సీఎండీ పి. రమేష్ బాబు మాట్లాడుతూ, మంచితనం, పరోపకారం మనుషులందరి సహజ లక్షణాలేనని.. అయితే, వేర్వేరు కారణాలతో ఆ లక్షణాలు మరుగునపడిపోతున్నాయని అన్నారు. మనుషుల్లో దాగివున్న మంచితనాన్ని, పరోపకారాన్నివెలికితీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పరోపకారం చేసే ప్రతి వ్యక్తికీ వెన్నుదన్నుగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఓ బలమైన వ్యవస్థ అండగా ఉందనే భరోసా ఇవ్వడం ద్వారా పరోపకారం చేసేవారికి మరింత ప్రోత్సాహం, మద్దతు లభిస్తా యనివెల్లడించారు. రాజ్యాంగం ప్రకారం మనకు సంక్రమించిన ప్రాథమిక హక్కులను పొందటం కంటే ముందు.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ) ప్రకారం, ప్రాథమిక విధులను పాటించాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి ఒక్కరికీ ప్రాథమిక విధులను గుర్తు చేస్తూ, వాటిని అందరూ పాటించేలా అవగాహన కల్పించేందుకు సిటిజెన్ ఫోర్స్ కృషి చేస్తుందని తెలిపారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ స్థాపించడం వెనుక ఎంతో ఆవేదన, మరెంతో పోరాటం దాగివున్నాయని రమేష్ బాబు అన్నారు. తన సోదరి మరణించే అరగంట ముందు ఆమెకు క్యాన్సర్ ఉన్నట్లుగా తెలిసిందని చెప్పారు. ఆమెను బతికించుకోవాలనే తపన తమకు.. జీవించివుండాలనే ఆశ తమ సోదరికీ ఉన్నప్పటికీ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని గుర్తు చేసుకున్నారు. నాటి ఘటనతో తమ కుటుంబం ఎంతో వేదనకు గురైందని, అలాంటి ఆవేదన ఇంకెవ్వరూ అనుభవిం చకూడదనే ఆలోచనతో క్యాన్సర్ క్లబ్ కు రూపకల్పన చేశామని తెలియజేశారు. ఎవరైనా క్యాన్సర్ వ్యాధి బారినపడినట్లయితే.. వ్యాధిని ఎదుర్కోవడంతో పాటు, ఆ వ్యాధి చికిత్సా వ్యయం, చికిత్సా కాలంలో కుటుంబ పోషణ, దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే ఆ వ్యక్తి కుటుంబ భవిష్యత్తు.. ఇవన్నీ ఆందోళన కలిగించే అంశాలే.. ఈ పరిస్థితిని అధిగమించి, ఎవరికి కష్టం వచ్చినా అందరూ అండగా ఉంటామనే సంకల్పంతో సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ పనిచేస్తుందని వెల్లడించారు. ఒక్కరి కోసం అందరు.. అందరి కోసం ఒక్కరు అనే స్ఫూర్తితో ఈ క్యాన్సర్ క్లబ్ రూపుదిద్దుకుందని తెలియజేశారు. తరతరాలుగా శుభకార్యాల్లో కొనసాగుతున్న చదివింపులు అనే సంస్కృతి మనందరికీ తెలిసిన అంశమే.. మంచి చెడుల్లో ఒకరికి అందరూ తోడుగా ఉంటామనే ఈ గొప్ప సంస్కృతిని అనుకరిస్తూ క్యాన్సర్ క్లబ్ ను రూపొందించామని చెప్పారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లో చేరడం ద్వారా, క్యాన్సర్ వ్యాధి లాంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడు తున్నవారికి చికిత్స నిమిత్తం సహాయం లభిస్తుందని ప్రకటించారు. సహాయం కావాల్సిన వారికి మిగతా సభ్యులందరి సహకారంతో మెరుగైన వైద్య చికిత్స లభించేలా సిటిజెన్ ఫోర్స్ కృషి చేస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరికీ వైద్యం నిలిచిపోకూడదనే సంకల్పంతో, అటువంటి పరిస్థితుల్లో ఉన్న వారికి సహాయం అందించడమే సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రాష్ట్ర రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ ఆసుపత్రి, వైద్య పరిశోధన సంస్థను నెలకొల్పుతున్నామని ప్రకటించారు. విద్యార్థులందరూ సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ లో సభ్యులుగా చేరాలని రమేష్ బాబు కోరారు. సిటిజెన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్ నందు సభ్యులుగా చేరేందుకు కళాశాల విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) డాక్టర్ తమ్మినేని హరిబాబు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విభాగ ప్రతినిధులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

# విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

డెంకాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని లెండి ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ పి.మధుసూదనరావు అన్నారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న ఈ కళాశాలలో సిటిజన్ ఫోర్స్ క్యాన్సర్ క్లబ్‌ను శనివారం ఆయన ప్రారంభించి, అవగాహన సదస్సులో మాట్లాడారు. ఆపదలో ఉన్న వారికి సాయపడేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ క్లబ్‌లో రిజిస్ట్రేషన్ ద్వారా క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. సిటిజన్ ఫోర్స్ ఫౌండేషన్ సీఎండీ రమేష్‌బాబు మాట్లాడుతూ సమాజ సేవ మరుగున పడుతోందన్నారు.




రమేష్‌బాబును సత్కరిస్తున్న కళాశాల ఛైర్మన్, యాజమాన్యం

Date : 27/07/2025 EditionName : ANDHRA PRADESH ( VIZIANAGARAM ) PageNo :

# 'Citizen Force Cancer Club' opened at Lendi



Lendi management and students with 'Citizen Force Cancer Club' at the Lendi Institute of Engineering and Technology on Saturday

KOPPARA GANDHI
VIZIANAGARAM

IN a powerful show of solidarity under the motto "All for One... One for All," the Citizen Force Cancer Club was inaugurated at the Lendi Institute of Engineering and Technology on Saturday.

The initiative, spearheaded by the Citizen Force Foundation aims to provide support for cancer treatment and raise awareness among the youth about their social responsibilities.

On the occasion, Lendi Chairman P Madhusudana Rao called upon students to cultivate the spirit of service and social commitment.

Citizen Force Foundation CMD P Ramesh Babu emphasised the importance of altruism in society. "Goodness and compassion are innate human qualities, but they often remain hidden due to various circumstances," he said.

He also shared a deeply personal story behind the formation of the Cancer Club. "I learned about my sister's cancer diagnosis just thirty minutes before her death. Despite her will to live, I couldn't save her. That anguish led to the birth of this initiative," he said.

Principal Dr VV Rama Reddy, Vice Principal (Admin) Dr Tammineni Haribabu attended the programme.